
షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు    తెలుగు దినపత్రిక



సంపుటి : 1 సంచిక : 244 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శనివారం 3 ఆగస్టు 2024 పేజీలు 8 : వెల 3/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 244 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Saturday 3 august 2024 PAGES : 8 PRICE : 3/-



# రథసారథి కోసం కమలం కసరత్తు

హైదరాబాద్

భారతీయ జనతా పార్టీ తెలంగాణ రథసారథిపై అధిష్టానం కసరత్తు తుది దశకు చేరింది. కొత్త, పాత వివాదంతో చాలా రోజులుగా తెలంగాణ కమలదళం నలిగిపోతోంది. స్థానిక సంస్థల ఎన్నికలు త్వరలోనే జరిగే అవకాశాలున్నాయి. ఈ నేపథ్యంలో కమలదళపతి నియామకంపై బీజేపీ అధిష్టానం ఫోకస్? పెట్టింది. లోకల్? బాడీ ఎలక్షన్స్? లో పోటీ చేసి సగం మేర సీట్లు సాధిస్తేనే తెలంగాణలో అధికారం సాధ్యమని భావిస్తోంది. ఇటీవల జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశాల్లో కార్యకర్తలను గెలిపించుకుంటామని బీజేపీ ఎంపీలు.. శపథం చేశారు. ఆలోచన ఘనంగానే ఉన్నా.. కార్యక్షేత్రంలో కమలనాథుల అడుగు ముందుకు పడలేదు.బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం చాలా మంది నేతలే పోటీ పడ్డారు. బీజేపీ ఎంపీలు ఈటల - మిగతా3లో

# ఉపాధ్యాయుల చేతిలో తెలంగాణ భవిష్యత్తు

- ప్రభుత్వ బడుల్లో చదువుకునే నేను ఈ స్థాయికి..
- తెలంగాణ ఉద్యమంలో టీచర్లది క్రియాశీలక పాత్ర
- తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో ఉపాధ్యాయుల పాత్ర మరువలేనిది
- 30వేల ప్రభుత్వ పాఠశాలల్లో 26లక్షల మంది విద్యార్థులు ఉన్నారు
- తల్లిదండ్రులు వారి భవిష్యత్‌ను ఉపాధ్యాయుల చేతుల్లో పెట్టారు
- "అమ్మ ఆదర్శ పాఠశాలల పేరుతో మహిళలకు బాధ్యత అప్పగించాం
- ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత విద్యుత్ అందించాలని అధికారులను ఆదేశించాం.
- గవర్నమెంట్ టీచర్లు చెప్పిన చదువుతో... ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగా: సీఎం రేవంత్ రెడ్డి
- అసెంబ్లీలో ఒకాయన అమెరికాలో చదివానని గొప్పగా చెప్పాడన్న సీఎం



హైదరాబాద్

ప్రభుత్వ బడుల్లోనే చదువుకుని తాను ఈ స్థాయికి వచ్చానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో ఉపాధ్యాయుల పాత్ర మరువలేనిదని అన్నారు. తెలంగాణ భవిష్యత్ ఎక్కడుందని ఈ క్షణం తనను అడిగితే వేలాది మంది ఉపాధ్యాయుల రూపంలో ఎల్బీ స్టేడియంలో ఉందని చెబుతానని ఉద్ఘాటించారు. ఎల్బీ స్టేడియంలో శుక్రవారం నాడు 30 వేల మంది ఉపాధ్యాయులతో సీఎం రేవంత్ ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. మొన్న అసెంబ్లీలో ఒకాయన మాట్లాడుతూ తాను గుంటూరులో, పూనాలో, అమెరికాలో చదువుకున్నానని చెబుతున్నాడని, తనకు గొప్పగొప్ప చదువులు వచ్చునని చెప్పే ప్రయత్నం చేశారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాజీ మంత్రి కేటీఆర్‌ను ఉద్దేశించి అన్నారు. నువ్వు ఎక్కడ చదివావు అంటూ ఆ వ్యక్తి నన్ను వెటకారంగా మాట్లాడే ప్రయత్నం చేశాడన్నారు. కానీ నేను కొండారెడ్డిపల్లెలో, తాండ్ర, వనపర్తి ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ కాలేజీలలో చదువుకున్నానని చెప్పానన్నారు. 30వేల ప్రభుత్వ పాఠశాలల్లో 26లక్షల మంది విద్యార్థులు ఉన్నారని... - మిగతా3లో



# బీమా ప్రీమియంపై జీఎస్టీ

- నిర్మలా సీతారామన్‌కు మమత లేఖ
- బీమా పాలసీల ప్రీమియంపై 18 శాతం జీఎస్టీ విధించడం ప్రజా వ్యతిరేక చర్య
- లైఫ్, హెల్త్ బీమాల ముఖ్య ఉద్దేశం ప్రజలకు ఆర్థిక భద్రత కల్పించడం, ఊహించని ఆరోగ్య సమస్యలు, ప్రమాదాలు, మరణాలు సంబవించినప్పుడు వారికి అండగా నిలబడటం
- బీమా ప్రీమియంలు పెంచడం వల్ల సామాన్య ప్రజానీకంగా ఆర్థిక భారం పడుతుంది

# రాష్ట్రంలో పోలీసుల రాజ్యం నడుస్తున్నది



- ప్రతి నెల రూ.275 కోట్లు మేము మా ప్రభుత్వంలో ఇచ్చాం
- పల్లె ప్రగతి డబ్బులు ఇవ్వటం లేదు
- తమ పెండింగ్ నిధుల కోసం సర్పంచులు పోరాడితే వారిని అన్యాయంగా అరెస్టు చేసిందని ఆగ్రహం
- తెలంగాణలో సర్పంచ్‌లు ఏం తప్పు చేశారు... సేవ చేయడమే వారి తప్పా?: హరీశ్ రావు
- పెండింగ్ బిల్లులు చెల్లించాలంటూ సచివాలయ ముట్టడికి జేఏసీ పిలుపు
- ఎక్కడికి అక్కడ సర్పంచ్‌లను అరెస్ట్ చేసిన పోలీసులు
- రాష్ట్రంలో పోలీస్ రాజ్యం నడుస్తోందని హరీశ్ రావు ఆగ్రహం

హైదరాబాద్

తెలంగాణలో సర్పంచ్‌లు ఏం తప్పు చేశారు? ప్రజలకు సేవ చేయడమే తప్పా? వడ్డీలకు తెచ్చి గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేశారు... అలాంటి - మిగతా3లో

## రాను రాను ఆడపిల్లలకు రక్షణ లేకుండా పోతోంది



- తెలంగాణ మహిళ మంత్రి వీడియో మార్ఫింగ్... ఫిర్యాదు
- సామాన్య మహిళలే కాదు మంచి హెూదా, పరపతి ఉన్న వారు కూడా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది.

హైదరాబాద్

రాను రాను సమాజంలో ఆడపిల్లలకు రక్షణ లేకుండా పోతోంది. యువతులపై లైంగిక వేధింపులే కాకుండా.. వారి ఫోటోలు, వీడియోలు మార్ఫింగ్ చేస్తూ దుర్మార్గానికి పాల్పడుతుంటారు కొందరు వ్యక్తులు. సామాన్య మహిళలే కాదు మంచి హెూదా, పరపతి ఉన్న వారు కూడా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. ఇప్పుడు ఏకంగా తెలంగాణ రాష్ట్ర మహిళ మంత్రిని సైతం వదలలేదు ఆగంతకులు. మంత్రి సీతక్కకు సంబంధించిన వీడియోను కొందరు ఆగంతకులు మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేసి వైరల్ చేశారు. వీడియోని మార్ఫింగ్ చేసి సౌండ్స్ మార్చి ఎక్స్ ఖాతాలో సదరు ఆగంతకులు సర్క్యులేట్ చేశారు. వారిపై చర్యలు తీసుకోవాలంటూ సైబర్ క్రైమ్ పోలీసులకు న్యాయవాది వెంకట నాయక్ ఫిర్యాదు చేశారు. అలానే మంత్రి పొన్నం ప్రభాకర్ వీడియో కూడా మార్ఫింగ్‌పై కూడా ఫిర్యాదు చేశారు. రెండు వీడియోలను సర్కులేట్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలంటూ వెంకట్ - మిగతా3లో

## పోస్టుమార్టం చేయలేక పారిపోవాలనుకున్నాం

- వయనాడ్ వైద్యుల ఆవేదన
- "నాకు పోస్ట్ మార్టం చేయడం అలవాటే
- కానీ వయనాడ్‌లో పరిస్థితి చాలా దారుణంగా ఉంది
- బండరాళ్ల కింద నలిగిపోయిన శవాలను చూస్తుంటే మాటల్లో చెప్పలేని భయం వేస్తోంది



# రెండు లక్షల ఉద్యోగాలు ఏమయ్యాయి

- దమ్ముంటే అశోక్ నగర్ వచ్చి.. నువ్విచ్చిన జాబ్ క్యాలెండర్ కరెక్ట్ అని చెప్పు..
- రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవాలు
- ఈ 8 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ఉద్యోగం ఇచ్చిందని అక్కడ ఉన్న నిరుద్యోగులతో చెప్పించాలన్నారు.
- మీరిచ్చిన జాబ్ క్యాలెండర్ బోగస్ అని తెలుసు..
- అయినా కూడా పిల్లల్లో ఉద్వేగాల్ని రెచ్చగొట్టేవిధంగా లేని ఒక వాతావరణం నిర్మాణం చేసే ప్రయత్నం చేస్తున్నారు



హైదరాబాద్

మార్పు మార్పు అంటూ తెలంగాణ ప్రజలను ఎక్కువ రోజులు ఏమార్చలేరని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఉద్దేశించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తప్పకుండా ప్రజలు తిరగబడే రోజు వస్తుందని హెచ్చరించారు. జాబ్ క్యాలెండర్‌లో ఉద్యోగాల సంఖ్య ప్రకటించకుండా నిరుద్యోగులను మోసం చేశారని హైదరాబాద్‌లోని గన్‌పార్క్ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి ఆయన నిరసనలు తెలిపారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. రెండు లక్షల ఉద్యోగాలు ఏమయ్యాయని ప్రశ్నించారు. దమ్ముంటే అశోక్‌నగర్‌కు వచ్చి.. నువ్వు ఇచ్చిన జాబ్ క్యాలెండర్ కరెక్ట్ అని చెప్పమని రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డికి సవాలు విసిరారు. ఈ 8 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ఉద్యోగం ఇచ్చిందని అక్కడ ఉన్న నిరుద్యోగులతో చెప్పించాలన్నారు. అలా చేస్తే మేమందరం రాజీనామా చేస్తామని సవాలు విసిరారు. రెండు లక్షల ఉద్యోగాలు బోగస్ అని కేటీఆర్ అన్నారు. ఈ విషయం మీకు కూడా తెలుసని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఉద్దేశించి అన్నారు. మీరిచ్చిన జాబ్ క్యాలెండర్ బోగస్ అని తెలుసు.. అయినా కూడా పిల్లల్లో ఉద్వేగాల్ని రెచ్చగొట్టేవిధంగా లేని ఒక వాతావరణం నిర్మాణం చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. - మిగతా3లో

# పోస్టుమార్టం చేయలేక పారిపోవాలనుకున్నాం



**వయనాడ్:** వైద్యుడిని దేవుడితో సమానంగా భావిస్తారు. చికిత్స ఒకటే కాదు వైద్య రంగంలో అణువణువునా వారి ప్రమేయం ఉంటుంది. మృతదేహాలను చూస్తేనే మనం వణికి పోతాం. అలాంటిది నుజ్జైన శరీరాలకు పోస్టుమార్టం చేయడంలో కూడా వైద్యులు కీలకంగా ఉంటారు. అయితే వయనాడ్ కొండచరియలు విరిగిపడిన ఘటనలో మాత్రం అక్కడి వైద్యులకు భయాందోళన కలిగించే పరిస్థితి ఎదురవుతోంది. పోస్టుమార్టం చేయలేక వైద్యులు పారిపోదామనుకుంటున్నారు. ఈ విషయాన్ని స్వయంగా ఓ వైద్యురాలే చెప్పడం అక్కడి పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. వయనాడ్‌లోని రెండు గ్రామాల్లో జులై 30 తెల్లవారుజామున కురిసిన భారీ వర్షాలకు కొండచరియలు విరిగిపడిన విషయం తెలిసిందే. అయితే ఈ ఘటనలో ఇప్పటికే 300లకుపైగా మృతి చెందారు. మట్టిలో కూరుకుపోయిన వారిని బయటకి తీసేందుకు భారీ యంత్రాల సాయం తీసుకుంటున్నారు. ప్రజలందరి మీదకు దూసుకెళ్లిన బండరాళ్ల కింద మృతదేహాలు నుజ్జయ్యాయి. దీనికితోడు వరుసపెట్టి శవాలు పోస్టుమార్టం సెక్షన్‌కి తరలుతుండటంతో వైద్యులు కూడా భయాందోళనకు గురవుతున్నారు.

ఈ క్రమంలో ఓ వైద్యురాలు మీడియాతో మాట్లాడుతూ.. “నాకు పోస్ట్ మార్టం చేయడం అలవాటే. కానీ వయనాడ్‌లో పరిస్థితి చాలా దారుణంగా ఉంది. బండరాళ్ల కింద నలిగిపోయిన శవాలను చూస్తుంటే మాటల్లో చెప్పలేని భయం వేస్తోంది. రెండు శవాలను ఆ స్థితిలో చూడగానే నా కళ్లు తిరిగాయి. ఇలాంటి పరిస్థితి ఇంతకుముందు ఎన్నడూ నాకు ఎదురుకాలేదు. కొన్ని శవాలైతే ఎవరో కూడా గుర్తుపట్టలేని స్థితిలో ముద్దయ్యాయి. ఒకరైతే పిండి మాదిరి మారిపోయారు. వారి శరీరాలను చూస్తుంటే వణుకుపుడుతోంది. మొదటి బాడీ చూడగానే భయమేసింది. దానికి ఎలాగోలా పోస్టుమార్టం పూర్తి చేశాం. రెండోది ఏడాది వయసున్న పిల్లవాడిది. ఆ మృతదేహాన్ని చూసి పోస్టుమార్టం కొనసాగించలేనని నిర్ణయించుకున్నా. ఆసుపత్రి నుంచి పారిపోయి పునరావాస శిబిరాన్ని వెళ్లాలనుకున్నా. కానీ సాధ్యపడలేదు. ఇప్పటివరకు 18 మృతదేహాలకు పోస్టుమార్టం పూర్తి చేశాం”అని ఆ వైద్యురాలు ఆవేదన వ్యక్తం చేసింది.

**మానసిక ఒత్తిడి..**

మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహిస్తున్న వైద్యులు మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. అయితే బాధితులను గుర్తించడానికి డీఎన్ఎ విశ్లేషణ కూడా సవాలుగా మారింది. కొందరి మృతదేహాల్లో కొన్ని అవయవాలే మిగిలి ఉండటంతో వాటి నుంచి నమూనాలను సేకరించడం సవాలుగా మారింది. ఇలాంటి పరిస్థితుల్లోనూ వైద్యులు అవిశ్రాంతంగా పని చేస్తున్నారు. మరోవైపు ప్రమాదం నుంచి బయటపడిన వారికి ఆరోగ్య శాఖ మంత్రి వీణా జార్జ్ కీలక సూచనలు చేశారు. వారందరికీ సైకలాజికల్ కౌన్సిలింగ్ ఇవ్వాలని వైద్యులకు సూచించారు. ఘటన తాలూకు దృశ్యాలు వారి జీవితాంతం వెంటాడకుండా ఈ కౌన్సిలింగ్ ఉపయోగపడుతుందని జార్జ్ తెలిపారు.

# వయనాడ్‌లో వందకు పైగా ఇండ్లు నిర్మిస్తాం




వయనాడ్ జిల్లాలో కొండచరియలు విరిగిపడిన ఉదంతంలో ఇప్పటివరకూ 300 మందికి పైగా మరణించారు. వయనాడ్ ఘటన హృదయ విదారకమని లోక్‌సభ విపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ అన్నారు. తాను నిన్నటి నుంచి వయనాడ్‌లోనే ఉన్నానని, ఇది భయానక విషాద ఘటన అని తాము ఇక్కడ అధికారులతో సమావేశమై పరిస్థితి సమీక్షిస్తున్నామని చెప్పారు. ఈ ఘటనలో మృతుల సంఖ్య ఎంతకు చేరవచ్చు, దెబ్బతిన్న గృహాల వివరాలు, నష్టాన్ని తగ్గించేందుకు, సహాయ పునరావాస కార్యక్రమాలను వేగవంతం చేయడంపై తమ వ్యూహాన్ని అధికారులు తమకు వివరించారని రాహుల్ తెలిపారు. తాము ఎలాంటి సాయం చేసేందుకైనా వెనుకాడమని, ఇక్కడే ఉండి సహాయ కార్యక్రమాలను పర్యవేక్షిస్తామని వివరించామని చెప్పారు. కాంగ్రెస్ కుటుంబం ఇక్కడ 100కుపైగా ఇండ్లను బాధితులకు నిర్మించి ఇస్తుందని, ఇది బాధితులకు తాము ఇస్తున్న భరోసా అని రాహుల్ గాంధీ తెలిపారు. ఇంతటి విషాదాన్ని కేరళ ముందెన్నడూ చూడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని రాష్ట్ర సీఎంతో కలిసి కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళతామని తెలిపారు. ఇది భిన్నమైన విషాదమని దీని నుంచి బయటపడేందుకు వినూత్న వ్యూహం తో ప్రణాళికా బద్ధంగా సహాయ, పునరావాస కార్యక్రమాలను చేపట్టాలని చెప్పారు. ఇక అంతకుముందు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వయనాడ్ జిల్లాలో పర్యటించారు. కొండచరియలు విరిగిపడిన ప్రాంతంలో బాధిత కుటుంబాలను, స్థానికులను కలిశారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు.

# 2027నాటికి దేశవ్యాప్తంగా 25వేల జన ఔషధి కేంద్రాలు




**ఢిల్లీ:** 2027 మార్చి 31నాటికి దేశవ్యాప్తంగా 25,000 జన ఔషధి కేంద్రాలు ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ సహాయ మంత్రి అనుప్రియ పటేల్ తెలిపారు. ఈ ఏడాది జూన్ నెలాఖరు నాటికి దేశవ్యాప్తంగా 12,616 కేంద్రాలు నెలకొల్పినట్లు ఆమె వెల్లడించారు. ప్రధానమంత్రి భారతీయ జన ఔషధి పరియోజన పథకంపై లోక్ సభలో మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. ఈసారి పార్లమెంట్ సమావేశాలు వాడీవేడిగా సాగుతున్నాయి. ప్రతిపక్షాలకు సైతం స్పష్టమైన మెజారిటీ రావడంతో వారు మాట్లాడేందుకు ఎక్కువ సమయం దొరుకుతోంది. ఈసారి ఏపీపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఈ సందర్భంగా సభలో ప్రధానమంత్రి భారతీయ జన ఔషధి పరియోజన పథకంపై మచిలీపట్నం జనసేన ఎంపీ వల్లభనేని బాలశౌరి ప్రశ్న లేవనెత్తారు. పథకం కింద ఇప్పటివరకూ ఎన్ని కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఎంత మేర అమ్మకాలు జరిగాయంటూ ఆయన ప్రశ్నించారు. దీనికి స్పందించిన కేంద్ర మంత్రి అనుప్రియ పటేల్ గత ఐదేళ్ల కాలంలో దేశవ్యాప్తంగా రూ.3,548.79కోట్ల విలువైన ఔషధాలు అమ్మినట్లు, అలాగే 2027నాటికి 25వేల కేంద్రాలు ఏర్పాటే లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆమె లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. ఇక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి రూ.8.34కోట్ల మందులు అమ్మినట్లు, అలాగే మచిలీపట్నంలో 07 జన ఔషధి కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు కేంద్ర మంత్రి వివరించారు. ఈ కేంద్రాల్లో 2047రకాల మందులు, 300రకాల సర్జికల్-మెడికల్ వస్తువులు అందుబాటులో ఉన్నట్లు ఆమె చెప్పుకొచ్చారు. వీటిల్లో అనాల్జెసిక్, యాంటీ-పైరేటిక్, యాంటీ-ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ-డయాబేటిక్, యాంటీ-బయోటిక్, యాంటీ-ఫంగల్, కార్డియో వస్కులర్, సైకోట్రోపిక్, డెర్మటాలజీ, విటమిన్స్, మినరల్స్, గ్యాస్ట్రో ఇంటెస్టినల్, రెస్పిరేటరీ, యాంటీ-క్యాన్సర్ సహా అనేక రకాల వ్యాధులకు ఔషధాలు అందుబాటులో ఉన్నాయన్నారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల నుంచి జన ఔషధి కేంద్రాల ఏర్పాటు కోసం దరఖాస్తు చేసుకోవచ్చని కేంద్రమంత్రి అనుప్రియ పటేల్ చెప్పారు.

## నలుగురు వ్యక్తులు సజీవంగా పాతిపెడితే..

### వీధి కుక్కలు తొవ్వడంతో బతికి బయటపడ్డా : ఆగ్రా వ్యక్తి

భూవివాదంలో నలుగురు వ్యక్తులు తనపై దాడి చేసి సజీవంగా పూడ్చి పెడితే వీధి కుక్కలు మట్టిని తవ్వడంతో బతికి బయటపడ్డానని ఓ వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ ఘటన ఉత్తరప్రదేశ్ రాష్ట్రం ఆగ్రాలో చోటు చేసుకుంది. పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ప్రకారం.. జులై 18న ఆగ్రాలోని అర్టోని ప్రాంతంలో 24 ఏళ్ల రూప్ కిశోర్‌పై నలుగురు వ్యక్తులు అంకిత్, గౌరవ్, కరణ్, ఆకాశ్ దాడి చేశారు. దాడి అనంతరం రూప్ కిశోర్ మరణించాడనుకుని అతడిని ఓ పొలంలో పాతిపెట్టి వెళ్లిపోయారు. అదే సమయంలో అక్కడికి వచ్చిన కొన్ని వీధి కుక్కలు మట్టిని తవ్వి కిశోర్ శరీరాన్ని కొరికాయి. దీంతో స్పృహలోకి వచ్చిన కిశోర్.. ఎలాగోల అక్కడి నుంచి బయటపడి కొంతమంది స్థానికుల కంటపడ్డాడు. రూప్ కిశోర్‌ను చూసిన స్థానికులు వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై రూప్ కిశోర్ తల్లి మాట్లాడుతూ.. ఇంటి వద్ద ఉన్న తన కుమారుడిని నలుగురు వ్యక్తులు బలవంతంగా తీసుకెళ్లి దాడి చేశారని అన్నారు. మరోవైపు బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు. నలుగురు నిందితుల కోసం గాలిస్తున్నట్లు చెప్పారు.

## నాపై ఈడీ దాడులు చేస్తుంది..
## చక్రవ్యూహ ప్రసంగంతో బీజేపీ కక్ష పెంచుకుందన్న రాహుల్




ఢిల్లీ: లోక్‌సభలో బీజేపీ విధానాలపై తాను చేసిన చక్రవ్యూహ ప్రసంగంపై కాషాయ పార్టీ తనపై పగ పెంచుకుందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఇందుకు సంబంధించి ఆయన శుక్రవారం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. చక్రవ్యూహ ప్రసంగంతోనే ఈడీ తనపై దాడులు నిర్వహించేందుకు ప్రణాళికలు రచిస్తోందని అంతర్గతంగా తెలిసినట్లు రాహుల్ చెప్పారు. “కేంద్ర దర్యాప్తు సంస్థ ఈడీ నాపై దాడి చేసేందుకు సిద్ధం అవుతోంది. లోక్‌సభలో నేను చేసిన చక్రవ్యూహ ప్రసంగం 2 ఇన్ 1కు ఏమాత్రం నచ్చలేదు. అందుకే ఈడీని ఉసిగొల్పుతున్నారు. చాయ్, బిస్కెట్లతో అధికారుల కోసం ఉత్సాహంతో ఎదురు చూస్తుంటా. ఇలాంటి దాడులను తట్టుకోవడానికి నేను సిద్ధంగా ఉన్నా. వారిని స్వాగతిస్తాను. ప్రధాని మోదీ పాలనలో దేశంలోని రైతులు, కార్మికులు, యువత భయాందోళనకు గురవుతున్నారు” అని రాహుల్ ఎక్స్‌లో పేర్కొన్నారు.

**చక్రవ్యూహ ప్రసంగం అంటే?**

జులై 29వ తేదీన కేంద్ర బడ్జెట్‌పై రాహుల్ గాంధీ సుదీర్ఘ ప్రసంగం చేశారు. మోదీ, కేంద్ర మంత్రి అమిత్ షాలపై విమర్శనాస్త్రాలు సంధించారు. బీజేపీకి గుర్తు కమలాన్ని ప్రదర్శించిన ఆయన 21వ శతాబ్దంలో కొత్త చక్రవ్యూహం సిద్ధమైందంటూ విమర్శలు గుప్పించారు. తాను చేసిన చక్రవ్యూహం ప్రసంగం అనంతరం తనపై దాడికి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ప్లాన్ చేసిందని ఆరోపించారు. ఈ విషయం ఈడీ అంతర్గత వర్గాల ద్వారా తనకు తెలిసిందన్నారు. మహాభారత కురుక్షేత్ర యుద్ధంలో అభిమన్యుడిని ఆరుగురు వ్యక్తులు చక్రవ్యూహంలో బంధించి చంపారని, తాను కొంచెం పరిశోధన చేసి చక్రవ్యూహాన్ని కనిపెట్టినట్లు రాహుల్ చెప్పారు. చక్రవ్యూహాన్ని పద్మవ్యూహం అని కూడా పిలవొచ్చని తెలిపారు. ‘21వ శతాబ్దంలో ఒక కొత్త చక్రవ్యూహం ఏర్పడింది. అభిమన్యుడిలా దేశంలోని యువకులు, రైతులు, మహిళలు, చిన్న, మధ్యతరహా వ్యాపారులు ప్రస్తుతం ఆరుగురు వ్యక్తుల కారణంగా నలిగిపోతున్నారు. చక్రవ్యూహంలో ఆరుగురు వ్యక్తులు మోదీ, షా, మోహన్ భగవత్, అజిత్ ధోవల్, ముకేశ్ అంబానీ, గౌతమ్ అదానీ’ అని రాహుల్ పేర్కొన్నారు.

## పార్లమెంటు ఆవరణలోకి ప్రవేశించిన కోతి..
## ఆ తర్వాత ఏం జరిగిందంటే?



**న్యూఢిల్లీ:** పార్లమెంట్‌లో బడ్జెట్ సమావేశాలు జరుగుతున్నాయి. అయితే ఒక కోతి పార్లమెంట్ ఆవరణలోకి ప్రవేశించింది. ఎంపీల కోసం రిజర్వు చేసిన లాబీ లోపలకు అది వచ్చింది. ఎంపీలు కూర్చొనే సీటుపై ఆ కోతి కూర్చొంది. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. శుక్రవారం మధ్యాహ్నం పార్లమెంట్‌లో కేంద్ర బడ్జెట్‌పై చర్చ జరుగుతోంది. ఇంతలో కొత్త పార్లమెంట్ భవనంలోకి ఒక కోతి ప్రవేశించింది. ఎంపీల కోసం రిజర్వు చేసిన లాబీలోకి అది వచ్చింది. లాబీలో ఎంపీలు కూర్చొనే సీటుపై ఆ కోతి కూర్చొంది. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. కాగా, పార్లమెంటు ప్రాంగణంలోకి కోతులు ప్రవేశించడం ఇదే తొలిసారి కాదు. గతంలో కూడా ఇలాంటి సంఘటనలు జరిగాయి. కోతుల నివారణకు పలు చర్యలు చేపట్టినా ఫలితం లేకపోయింది. గత ఏడాది జీ20 సమ్మిట్ సందర్భంగా కోతులను భయపెట్టేందుకు గ్రే లంగూర్ కోతుల కటౌట్‌లను పలు చోట్ల ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేసింది.

## బీమా ప్రీమియంపై జీఎస్టీ



**కోల్‌కతా:** జీవిత బీమా, ఆరోగ్య బీమా పాలసీల ప్రీమియంపై 18 శాతం జీఎస్టీ విధించడం ప్రజా వ్యతిరేక చర్య అని, తక్షణం ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ను పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కోరారు. ఈ మేరకు కేంద్ర మంత్రికి మమతా బెనర్జీ లేఖ రాశారు. లైఫ్, హెల్త్ బీమాల ముఖ్య ఉద్దేశం ప్రజలకు ఆర్థిక భద్రత కల్పించడం, ఊహించని ఆరోగ్య సమస్యలు, ప్రమాదాలు, మరణాలు సంబవించినప్పుడు వారికి అండగా నిలబడటమని సీఎం పేర్కొన్నారు. “జీవిత బీమా, ఆరోగ్య బీమా పథకాలు/ప్రొడక్ట్‌లపై 18 శాతం జీఎస్టీ విధించడానికి సంబంధించి తీవ్ర ఆవేదనతో మీకు ఈ లేఖ రాస్తున్నాను. బీమా ప్రీమియంలు పెంచడం వల్ల సామాన్య ప్రజానీకంగా ఆర్థిక భారం పడుతుంది. ఇందువల్ల కొత్త పాలసీలు తీసుకునేందుకు, ఉన్న పాలసీలను కొనసాగించేందుకు ప్రజలు వెనుకంజ వేస్తారు. ఇది వారిని మరింత ఇబ్బందుల్లోకి నెట్టేస్తుంది. ఈ ప్రజావ్యతిరేక పన్నుల విధానాన్ని పునఃసమీక్షించి జీవిత, ఆరోగ్య బీమా పథకాల ప్రీమియంపై జీఎస్టీని ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను” అని మమత ఆ లేఖలో పేర్కొన్నారు. బీమా పథకాల ప్రీమియంపై జీఎస్టీ నిర్ణయాన్ని కేంద్రం ఉపసంహరించకుంటే తమ పార్టీ ఆందోళనలకు దిగుతుందని మమత గురువారంనాడు ప్రకటించారు.

**దీనికి ముందు గడ్కరి సైతం...**

కాగా, ఇదే విషయంపై బీజేపీ సీనియర్ నేత, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి సైతం ఇటీవల నిర్మలా సీతామన్‌కు లేఖ రాశారు. జీవిత, మెడికల్ ఇన్సూరెన్స్ ప్లాన్ల ప్రీమియంపై జీఎస్టీ ఉపసంహరించుకోవాలని మంత్రిని కోరారు. కేంద్ర బడ్జెట్‌పై విపక్షాల నుంచి ఆర్థిక మంత్రి విమర్శలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో నితిన్ గడ్కరి లేఖ రాయడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

## ‘ఎలక్టోరల్ బాండ్ల’పై
## సిట్ విచారణకు సుప్రీం నిరాకరణ



**న్యూఢిల్లీ:** ఎలక్టోరల్ బాండ్ల పై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో ప్రత్యేక దర్యాప్తు బృందంతో విచారణ జరిపాలించాలని దాఖలైన పిటిషన్లను సుప్రీంకోర్టు శుక్రవారం తోసిపుచ్చింది. రాజకీయ పార్టీలు, కార్పొరేట్ దాతల మధ్య ‘క్విడ్ ప్రో కో’ జరిగిందంటూ వచ్చిన ఆరోపణలో సిట్ దర్యాప్తు జరిపించాలని రెండు స్వచ్ఛంద సంస్థలు దాఖలు చేసిన ప్రజాప్రయోజనాల వ్యాజ్యాన్ని సర్వోన్నత న్యాయస్థానం విచారించింది. సాధారణ చట్టం కింద చర్యలు తీసుకునే మార్గాలు ఉన్నందున దీనిపై మాజీ న్యాయమూర్తితో విచారణకు ఆదేశించడం సరికాదని, ఆర్టికల్ 32 కింద ఈ దశలో జోక్యం చేసుకోలేమని సీజేఐ డీవై చంద్రచూడ్ సారథ్యంలోని జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం పేర్కొంది. సిట్ విచారణకు నిరాకరించింది. రాజకీయ పార్టీలకు నిధులు సమకూర్చేందుకు తీసుకువచ్చిన ఎన్నికల బాండ్ల చెల్లుబాటుపై సుప్రీంకోర్టు గత ఫిబ్రవరి 15న సంచలన తీర్పునిచ్చింది. ఈ పథకం రాజ్యాంగ విరుద్ధమని, సమాచార హక్కు చట్టం ఆర్టికల్ 19(1)ను ఉల్లంఘించడమే అవుతుందని తీర్పు వెలువరించింది. బ్యాంకులు తక్షణమే ఎన్నికల బాండ్ల జారీని నిలిపివేయాలని ఆదేశించింది. ఇదే సమయంలో విరాళాలు ఇచ్చిన వారి పేర్లు రహస్యంగా ఉంచడం కూడా ఆదాయపు పన్ను చట్టాన్ని ఉల్లంఘించడమనని పేర్కొంది. ఈ ఎన్నికల బాండ్ పథకం 2018లో అమల్లోకి వచ్చింది. రాజకీయ పార్టీలు విరాళాల గురించి బహిర్గతం చేయనవసరం లేదని అందులో పేర్కొంది. ఈ పథకం రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు ఇటీవల తీర్పు వెలువరించడంతో పాటు కేంద్రానికి నోటీసులు పంపింది.

# ఉపాధ్యాయుల చేతిలో తెలంగాణ భవిష్యత్తు

-మొదటిపేజీ తరువాయి

తల్లిదండ్రులు వారి భవిష్యత్‌ను ఉపాధ్యాయుల చేతుల్లో పెట్టారని వివరించారు. రాష్ట్రం వస్తే విద్యా విధానం బాగుపడుతుందనుకున్నాం.. ఉపాధ్యాయుల గౌరవం పెరుగుతుందనుకున్నామని చెప్పారు. కోదండరాం, హరగోపాల్, చుక్కా రామయ్య లాంటి వాళ్లకు గొప్ప గౌరవం దక్కుతుందని అనుకున్నామని కానీ తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఏం జరిగిందో చూశామని అన్నారు. గత పాలకులు ఉపాధ్యాయులను ఏ విధంగా అవమానించారో చూశామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.



**బడ్జెట్‌లో 7.3 శాతం కేటాయించాం..**

" తెలంగాణ బడ్జెట్‌లో విద్యకు 10శాతం కేటాయించాలని భావించాం. కానీ హామీల అమలు దృష్ట్యా 7.3శాతం అంటే రూ.21వేల కోట్లకు పైగా కేటాయించాం. ప్రభుత్వ ఆధీనంలో ఉన్న 30వేల పాఠశాలల్లో.. 26లక్షల విద్యార్థులు చదువుకుంటున్నారు..10వేల ప్రైవేట్ పాఠశాలల్లో.. 33 లక్షల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు.ప్రైవేట్ పాఠశాలల్లో మీకంటే గొప్ప టీచర్లున్నారా? మౌలిక సదుపాయాలు లేకపోవడమే ఇందుకు కారణం కావచ్చు. తెలంగాణలో ఉద్యోగుల పరిస్థితి ఉమ్మడి రాష్ట్రంలో కంటే దారుణంగా ఉంది.. ఇది కఠోర నిజం. టీచర్లు తేనెతుట్టె లాంటి వాళ్లు.. హాని చేయాలని చూస్తే తీనెటీగల్లా ఎదురుదాడికి దిగుతారు. ప్రభుత్వంపై ఉద్యోగులకు నమ్మకం కలిగించేందుకు ప్రతీ నెలా 1వ తేదీనే జీతాలు అందించేలా చర్యలు తీసుకున్నాం. పదిహేనేళ్లుగా పెండింగ్‌లో ఉన్న టీచర్ల ప్రమోషన్ల అంశాన్ని పరిష్కరించాం. మీ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పడానికే ఈ సమావేశం ఏర్పాటు చేశాం" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు.

**ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు తగ్గాయి..**

"తెలంగాణ భవిష్యత్ మా చేతుల్లో కాదు.. మీ చేతుల్లో ఉందని చెప్పేందుకే ఈ సమావేశం. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే నేను ఈ స్థాయికి చేరా. అలాంటి ప్రభుత్వ టీచర్లను కలుసుకునేందుకే ఈ ఆత్మీయ సమావేశం. టీచర్లంతా 90శాతం పైగా నిబద్ధతతో పనిచేయాలి.. విద్యార్థులకు విద్యనందించాలి. గత ఏడాదికంటే ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలల్లో 2లక్షలకు పైగా విద్యార్థుల అడ్మిషన్లు తగ్గాయి. ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లడం ఆత్మగౌరవమని భావించేలా పాఠశాలలను తీర్చిదిద్దాలి. ప్రభుత్వం వైపు నుంచి మీ సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు మాకు ఎలాంటి భేషజాలు లేవు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపరిచేందుకు స్వయం సహాయక మహిళా సంఘాలకు బాధ్యత అప్పగించాం" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

**కార్యదీక్షతో పనిచేయాలి..**

"అమ్మ ఆదర్శ పాఠశాలల పేరుతో మహిళలకు బాధ్యత అప్పగించాం. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత విద్యుత్ అందించాలని అధికారులను ఆదేశించాం. తెలంగాణ బలపడాలి అంటే మనందరం కార్యదీక్షతో పనిచేయాలి. క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపట్టనుంది. గ్రామీణ ప్రాంతాల నుంచి మండల కేంద్రాల్లో మినీ స్టేడియంల ఏర్పాటుకు ప్రభుత్వం ఆలోచన చేస్తుంది. నైపుణ్యం లేకపోవడం వల్లే నిరుద్యోగం పెరుగుతోంది. అందుకే ముచ్చర్లలో 50 ఎకరాల్లో రూ.150 కోట్లతో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి శంకుస్థాపన చేసుకున్నాం. స్కిల్ యూనివర్సిటీలో యువకులకు నైపుణ్యంతో పాటు ఉద్యోగ, ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకుంటున్నాం. క్రీడలను ప్రోత్సహించేందుకు స్పోర్ట్స్ పాలసీని తీసుకొస్తాం. మీరు నేర్పే విద్యనే రేపటి తెలంగాణ భవిష్యత్‌కు బాటలు వేస్తుంది. పేద విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దడమే మీ లక్ష్యం కావాలి" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రం కంటే బీఆర్ఎస్ పాలనలో ఉద్యోగుల పరిస్థితులు దిగజారాయన్నారు. తాము అధికారంలోకి వచ్చాక ప్రభుత్వంలోని లోపాలను సరిచేస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వం ఉపాధ్యాయులను అవమానించిందని ఆరోపించారు. దళిత, ఆదివాసీ, బీసీ బిడ్డలు ఈరోజు ఉన్నత చదువులు చదవాలన్నారు.

# రెండు లక్షల ఉద్యోగాలు ఏమయ్యాయి

-మొదటిపేజీ తరువాయి

మీ క్యాలెండర్ బోగస్.. అందులో ఉద్యోగాలే లేవు. అందులో తారీఖులు తప్ప ఏమీ లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు. జాబ్ క్యాలెండర్‌పై చర్చ పెట్టమంటే రాష్ట్ర ప్రభుత్వం పారిపోయిందని ఎద్దేవా చేశారు. సిగ్గులేకుండా మళ్లీ మా ఎమ్మెల్యేలను సాటి ఎమ్మెల్యేతో ఒక బజారు భాషలో తిట్టించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ప్రజాస్వామ్యానికి, శాసనభకు చీకటి రోజు అని ఆయన వ్యాఖ్యానించారు.

దుర్మార్గమైన పద్ధతిలో నిన్న, మొన్న మా అక్కల్ని అవమానించారని.. ఇవాళ ఒక సభ్యుడు అమ్మ, అక్క అని తిడుతుంటే శాడిస్టు మాదిరిగా ముఖ్యమంత్రి పైశాచిక ఆనందం పొందుతూ అందర్నీ ఉసిగొల్పుతున్నారని కేటీఆర్ మండిపడ్డారు. ఒక శాడిస్టు ముఖ్యమంత్రిలా వ్యవహరిస్తున్నారని రేవంత్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనికి తప్పకుండా తెలంగాణ యువత తప్పకుండా రేవంత్ రెడ్డికి తగు రీతిలో సమాధానం చెబుతుందని హెచ్చరించారు.. ఎక్కువ రోజులు డ్రామా నడవదని స్పష్టం చేశారు.



ఈ ఐదారు రోజుల శాసన సభ సమావేశాల్లో ప్రభుత్వం తేలిపోయిందని కేటీఆర్ అన్నారు. గవర్నమెంట్‌లో విషయం లేదు.. కేవలం ఊదరగొట్టే ఊకదంపుడు ఉపన్యాసాలు తప్ప ఏమీ లేవని తేలిపోయిందని కాబట్టే ఈ బజారు భాషతో మమ్మల్ని రెచ్చగొడుతున్నారని తెలిపారు. మంచిగా మాట్లాడుతుంటే కావాలనే ఉసిగొల్పి ప్రజల దృష్టి మరల్చే ఒక చీప్ టాక్టిక్స్‌కు చేస్తున్నారని మండిపడ్డారు. ఈయన చీఫ్ మినిస్టర్ కాదు.. చీప్ మినిస్టర్ అని ఎద్దేవా చేశారు. ఒక శాడిస్టు ముఖ్యమంత్రిగా పైశాచిక ఆనందం పొందుతూ.. ఆడబిడ్డలను అవమానిస్తూ.. ఎమ్మెల్యేలను బూతులు తిట్టిస్తూ ఇష్టమొచ్చినట్టు ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారని అన్నారు. అందుకే అసెంబ్లీలో నిరసన చెప్పి బయల్దేరి గన్‌పార్క్ వద్దకు వచ్చి.. మా శాసన సభ్యులు, మండలి సభ్యులు అందరం వచ్చి మా నిరసన చెబుతున్నామని పేర్కొన్నారు. హైదరాబాద్ మీద కూడా కాంగ్రెస్ ప్రభుత్వం పచ్చి అబద్దాలు చెబుతుందని కేటీఆర్ మండిపడ్డారు. ఆ విషయంలో కూడా తప్పకుండా ప్రభుత్వాన్ని తూర్పార పడుదామని అనుకున్నామని చెప్పారు. కానీ బజారు భాషలో మాట్లాడేసరికి మా అక్క కోవ లక్ష్మీ దుఃఖం ఆపుకోలేక.. తమను బయటకు తీసుకొచ్చారని తెలిపారు. ఈ శాసనసభలో తెలంగాణ ప్రజలకు న్యాయం చేసే ముచ్చట్లు లేవని.. కేవలం కాంగ్రెస్ పార్టీ డ్రామాలు, కాంగ్రెస్ పార్టీ నాటకాలు తప్ప ఏమీ లేవని మండిపడ్డారు. అప్పులు, అప్పులు అని ఇన్ని రోజులు తప్పుడు కూతలు కూశారని చెప్పారు. అప్పులు లేవు.. ఈ రాష్ట్రం రెవెన్యూ సర్‌ప్లస్ స్టేట్ అని మేం ఎస్టాబ్లిష్ చేస్తే ఇవాళ నోరు మూసుకున్నారని తెలిపారు. అనేక విషయాలను డైవర్ట్ చేయడానికే మా అక్కల మీద నోరుపారేసుకుని.. కావాలని ప్రజల దృష్టి మరల్చే ఓ చిల్లర ప్రయత్నం చేస్తున్నాడు.. ఈ చిల్లర ముఖ్యమంత్రి అని మండిపడ్డారు. కాంగ్రెస్ చేస్తున్న మోసాన్ని గ్రహించాలని తెలంగాణ ప్రజలను విజ్ఞప్తి చేశారు.

**తెలంగాణ శాసనసభ దుశ్శాసన సభగా మారింది..**

**ఇదేనా పిల్లలకు నేర్పేది.. హరీశ్‌రావు ఫైర్**

తెలంగాణ శాసనసభ దుశ్శాసనసభగా మారిందని బీఆర్ఎస్ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపడ్డారు. సభ్యసమాజం తలదించుకునే విధంగా శాసనసభలో వ్యవహారాలు నడుస్తున్నాయని విమర్శించారు. జాబ్ క్యాలెండర్‌లో ఉద్యోగాల సంఖ్య ప్రకటించకుండా నిరుద్యోగులను మోసం చేశారని హైదరాబాద్‌లోని గన్‌పార్క్ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి ఆయన నిరసనలు తెలిపారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై దానం నాగేందర్ అసభ్య పదజాలంతో మాట్లాడటంపై ధ్వజమెత్తారు. ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు దక్కే గౌరవం ఇదేనా అని హరీశ్ రావు ప్రశ్నించారు. నిన్న మహిళా శాసనసభ్యులను పట్టుకుని నోటితో ఉచ్చరించలేని భాషలో ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి మాట్లాడారని గుర్తుచేశారు. నిన్న మహిళా ఎమ్మెల్యేలను అవమానపరిచారని%ౌ% ఇవాళ ఈ దేశంలోని మహిళామూర్తులు, కన్నతల్లులను అవమానపరిచేలా శాసనసభలో సభ్యులు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. సభా నాయకుడే సభలో ఉండి ఈరకంగా బీఆర్ఎస్ పార్టీని, ఎమ్మెల్యేలను తిట్టించే ప్రయత్నం చేయడం ఏరకంగా సమంజసమని ప్రశ్నించారు. అది మనుషులు మాట్లాడే భాష కాదు పశువులు మాట్లాడే భాష అని దానం నాగేందర్‌పై హరీశ్‌రావు మండిపడ్డారు . ఒక రౌడీ షీటర్లు బయట మాట్లాడే భాషను శాసనసభ్యుడు సభలో మాట్లాడటం తగునా అని ప్రశ్నించారు. దీనికి స్పీకర్ ఎందుకు మైక్ కట్ చేయరు? దీన్ని సభా నాయకుడు ఏరకంగా ఎంకరేజ్ చేస్తారని ప్రశ్నించారు. తాము ఎప్పుడైనా ప్రభుత్వాన్ని ఘాటుగా విమర్శిస్తే.. తప్పులు ఎత్తిచూపితే కొన్ని సెకన్లలోనే తమ మైకులు కట్‌అవుతున్నాయని చెప్పారు. కానీ ఆ సభ్యుడు మాత్రం నోటికొచ్చినట్లుగా కన్నతల్లులను అవమానపరిచేలా మాట్లాడినా ఎందుకు మైక్ కట్ చేయట్లేదని నిలదీశారు. అవసరమైతే శాసనసభ్యులను సభ నుంచి బహిష్కరిస్తామని నిన్న ముఖ్యమంత్రి అన్నారని గుర్తుచేశారు. ఇవాళ రౌడీ భాషను మాట్లాడిన ఈయన్ను బహిష్కరించకూడదా? అని నిలదీశారు. ఒక రౌడీ భాషను మాట్లాడుతుంటే, మాతృమూర్తులను అవమానిస్తుంటే స్పీకర్ మైక్ కట్ చేయడు.. సభానాయకుడు ఖండించడు.. పైగా ముసిముసి నవ్వులు నవ్వుతుంటాడని మండిపడ్డారు. నిజంగా మీకు మాతృమూర్తుల మీద, మహిళల మీద గౌరవం ఉంటే తక్షణమే ఆ శాసనసభ్యుడిని బహిష్కరించాలని డిమాండ్ చేశారు. ఇదేమీ రాజ్యమో అర్థం అవ్వట్లేదని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. నిన్న మహిళా ఎమ్మెల్యేలను అవమానపరిచారని.. ఇవాళ మాతృమూర్తులను అవమానపరిచారని అన్నారు. మాతృత్వ విలువ తెలియని వాళ్లే ఈ రకంగా మాట్లాడతారని మండిపడ్డారు. ఇది మంచి పద్ధతి కాదని.. ఇప్పటికైనా ఆ సభ్యుడిని ఎక్స్‌పెల్ చేయాలని డిమాండ్ చేశారు. తల్లులు, మహిళల గురించి ఈరకంగా మాట్లాడుతుంటే కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు ఎందుకు స్పందించడం లేదని నిలదీశారు. సభను నడిపే తీరు ఇదేనా.. మన పిల్లలకు ఇదేనా నేర్పించేది అని హరీశ్‌రావు మండిపడ్డారు. ఈ భాషను చూసి మన పిల్లలు ఏమనుకుంటారని ప్రశ్నించారు. తెలంగాణ శాసనసభ పరువు, ప్రతిష్టను మంటగలిపారని, తెలంగాణ శాసనసభ గౌరవాన్ని తలదించుకునేలా ఈ రోజు శాసనసభ నడుస్తుందని మండిపడ్డారు. ఇది చాలా దుర్మార్గమైన భాష అని అన్నారు. దీన్ని శాసనసభలో ఎంకరేజ్ చేస్తున్నారని మండిపడ్డారు. నిజంగా మేం ఆరకంగా చేసి ఉంటే ఇవాళ ఒక్క కాంగ్రెస్ సభ్యుడైనా మిగిలి ఉండేవాళ్లా? అని అడిగారు. మేం ఆరకంగా చేశామా? ఆ సంస్కృతిని మేం ఎంకరేజ్ చేశామా? అని ప్రశ్నించారు. గతంలో ఇదే శాసనసభ్యుడు తెలంగాణ ఉద్యమం మీద మాట్లాడి నాలుక కరుచుకుని క్షమాపణ చెప్పారని హరీశ్‌రావు గుర్తుచేశారు. మళ్లీ ఈ రోజు అదే భాష మాట్లాడారని అన్నారు. భగవంతుడు ఉన్నారు.. ప్రజలు ఉన్నారని.. తప్పకుండా అతనికి తగిన శాస్తి జరుగుతుందని వ్యాఖ్యానించారు. ఆ శాస్తి జరిగే దాకా కూడా వదిలిపెట్టమని స్పష్టం చేశారు. ఆ శాసనసభ్యుడి మీద అనర్హత వేటు వేసేది ఖాయమని.. రేపు ఆయన మాజీగా మిగలడం తప్పదని అన్నారు.

## ఆలోపు నీ సభ్యత్వం ఉంటుందో లేదో చూసుకో..

# సీఎం రేవంత్‌కు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి చురక

**హైదరాబాద్:** కొందరు ఎమ్మెల్యేల సభ్యత్వాల రద్దు తర్వాత సంగతి సీఎం రేవంత్ అమెరికా వెళ్లి వచ్చే వరకు ఆయన సభ్యత్వం ఉంటుందో లేదో చూసుకోవాలంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చురకలంటించారు. ఖమ్మం, నల్లగొండ మంత్రులు ఆయన సభ్యత్వం రద్దు చేసేలా ఉన్నారంటూ సెటైర్లు వేశారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి బెదిరిస్తే ఇక్కడ భయపడే వాళ్లు ఎవరూ లేరన్నారు. అసెంబ్లీలో మైక్ ఇవ్వడం లేదని ఆరోపించారు. సబితా ఇంద్రారెడ్డిని అవమానించినందుకు సీఎం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే సభ్యత్వం రద్దు అవుతుందో లేదో కానీ.. అమెరికా వెళ్లి వచ్చేవరకు మీ సభ్యత్వం ఉంటుందో లేదో చూసుకోవాలంటూ రేవంత్ రెడ్డిని హెచ్చరించారు. హుజురాబాద్ ప్రజలకు రెండో విడత దళిత బంధు నిధులు విడుదల చేయాలన్నారు. హుజురాబాద్‌లో అగ్నిప్రమాదం జరిగితే ప్రభుత్వం స్పందించలేదన్నారు. తన జీతం నుంచి బాధితులకు రూ.4 లక్షలు ఇచ్చానని చెప్పారు. హుజురాబాద్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ మిత్రుడు మీడియా వాళ్లను ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల సభ్యత్వం రద్దు అవుతుందో లేదో కానీ మీరు



అమెరికా వెళ్లి వచ్చే వరకు మీ సభ్యత్వం రద్దు అయ్యేలా ఉంది

## రాష్ట్రంలో పోలీసుల రాజ్యం నడుస్తున్నది



-మొదటిపేజీ తరువాయి

వారిని ఇప్పుడు అరెస్ట్ చేయడం దారుణమని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులు చెల్లించాలంటూ రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం జేఏసీ సెక్రటరియేట్ ముట్టడికి పిలుపునిచ్చింది. అయితే వారిని పోలీసులు ఎక్కడికి అక్కడ అరెస్ట్ చేశారు. తిరుమలగిరి పోలీస్ స్టేషన్‌లో అరెస్టైన సర్పంచ్‌లను పరామర్శించిన హరీశ్ రావు ఆ తర్వాత మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో పోలీసుల రాజ్యం నడుస్తుంది. సర్పంచులు ఏం తప్పు చేశారు. ప్రజలకు సేవ చేయటం తప్పా? వడ్డీలకు తెచ్చి, గ్రామాల్లో కార్యక్రమాలు చేశారు. అలాంటి వారిని అరెస్ట్ చేయడం సిగ్గు చేటని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు ఫైర్ అయ్యారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులను చెల్లించాలంటూ రాష్ట్ర సర్పంచుల సంఘం జేఏసీ సెక్రటేరియట్ ముట్టడికి పిలుపునిచ్చింది. ఇందులో భాగంగా ఎక్కడిక్కడ సర్పంచ్‌లను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా తిరుమలగిరి పోలీస్ స్టేషన్‌లో పలువురు సర్పంచ్‌లను హరీశ్ రావు పరామర్శించి సంఘీభా వం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలులు అయి నా ఎనిమిది పైసలు కూడా గ్రామ పంచాయతీలకు ఇవ్వలేదని మండిపడ్డారు. కేంద్రం ఇచ్చిన రూ.500 కోట్లు కూడా విడుదల చేయలేదని ఆరోపించారు. గ్రామ పంచాయతీల్లో పారిశుద్ధ్యం లోపించింది. జ్వరాలతో జనం బాధపడుతున్నారు. ప్రభుత్వం మొద్దు నిద్ర పోతున్నదని మండిపడ్డారు. రాష్ట్రంలో పోలీసుల రాజ్యం నడుస్తోందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 8 నెలులైనా ఎనిమిది పైసలు కూడా గ్రామ పంచాయతీలకు ఇవ్వలేదన్నారు. కేంద్రం ఇచ్చిన రూ.500 కోట్లు కూడా విడుదల చేయలేదని ఆరోపించారు. గ్రామ పంచాయతీల్లో పారిశుధ్యం లోపించిందని ధ్వజమెత్తారు. జ్వరాలతో ప్రజలు బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత జరుగుతున్నా ప్రభుత్వం మొద్దు నిద్రపోతోందన్నారు. తమ ప్రభుత్వంలో ప్రతి నెలా రూ.275 కోట్లు ఇచ్చామన్నారు. ఇప్పుడు పల్లె ప్రగతి డబ్బులు ఇవ్వటం లేదన్నారు. పెండింగ్ నిధుల కోసం సర్పంచ్‌లు ప్రశ్నిస్తే అన్యాయంగా అరెస్ట్ చేశారన్నారు. ప్రతి నెల రూ.275 కోట్లు మేము మా ప్రభుత్వంలో ఇచ్చాం. పల్లె ప్రగతి డబ్బులు ఇవ్వటం లేదన్నారు. తమ పెండింగ్ నిధుల కోసం సర్పంచులు పోరాడితే వారిని అన్యాయంగా అరెస్టు చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, సంజయ్, బండారి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ ఉన్నారు.

## బీఆర్ఎస్ సభ్యులపై దానం నాగేందర్ పరుషపదజాలం... ఆపై వివరణ

**తాను సభలో మునుపెన్నడూ అలా మాట్లాడలేదన్న దానం నాగేందర్**

**తన వ్యాఖ్యలపై విచారం వ్యక్తం చేసిన దానం నాగేందర్**

**వ్యాఖ్యలను పరిశీలించి అవసరమైతే రికార్డుల నుంచి తొలగిస్తానన్న స్పీకర్**

హైదరాబాద్ నగరంలో అభివృద్ధి కార్యక్రమాలపై శాసనసభలో స్వల్పకాలిక చర్చ జరిగింది. ఈ అంశంపై దానం నాగేందర్ చర్చను ప్రారంభించారు. ఆయన మాట్లాడటంపై బీఆర్ఎస్ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. ఆయనకు మాట్లాడేందుకు అవకాశమివ్వడంపై అభ్యంతరం తెలిపారు. దీంతో బీఆర్ఎస్ సభ్యులపై దానం పరుషపదజాలం ఉపయోగించారు. దీంతో బీఆర్ఎస్ సభ్యులు నిరసన తెలిపారు. తన వ్యాఖ్యలపై దానం నాగేందర్ వివరణ ఇచ్చారు. తాను సభలో గతంలో ఎప్పుడూ ఇలా మాట్లాడలేదన్నారు. సభలో తాను సీనియర్ వ్యక్తిని అన్నారు. తాను చేసిన వ్యాఖ్యల పట్ల దానం విచారం వ్యక్తం చేశారు. తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లు చెప్పారు. తనను రెచ్చగొట్టారని, దీంతో తాను మాట్లాడవలసి వచ్చిందన్నారు. తన గురించి, తన పనితీరు గురించి అందరికీ తెలుసునన్నారు. అయినప్పటికీ తాను ఉపయోగించిన పదజాలం తెలంగాణలో మామూలే అన్నారు. ఈ వ్యాఖ్యలపై స్పందించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్... దానం వ్యాఖ్యలను పరిశీలించి అవసరమైతే రికార్డుల నుంచి తొలగిస్తామన్నారు.

## రాను రాను ఆడపిల్లలకు రక్షణ లేకుండా పోతోంది

-మొదటిపేజీ తరువాయి

నాయక్ ఫిర్యాదులో పేర్కొన్నారు. అడ్వకేట్ వెంకట నాయక్ ఫిర్యాదుపై కేసు నమోదు చేసి సైబర్ క్రైమ్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఐటీఏ -2000-200, 79,33,(4),353(1) బీఎన్ఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేసిన హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

**అసెంబ్లీలో చర్చ**

మరోవైపు మంత్రి సీతక్క వీడియో మార్ఫింగ్ అంశం తెలంగాణ అసెంబ్లీలో చర్చకు వచ్చింది. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. సభలో ఏదో వీడియో తీసుకుని ఇష్టారాజ్యంగా పోస్టు చేస్తున్నారని, పోలీసులు దీనిపై చర్యలు తీసుకోవాలని కోరారు. గిరిజన మహిళా మంత్రిపై ఇలాంటి పోస్టులా అంటూ మండిపడ్డారు. మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ... పార్లమెంట్, అసెంబ్లీలో ఫోటోలు తీయడం నేరమని.. దీనిపై కచ్చితంగా చర్యలు ఉంటాయన్నారు. సీతక్క మీద తప్పుడు ట్రోలింగ్ చేస్తే చర్యలు తీసుకోవద్దా... ప్రతిపక్ష సభ్యులు చర్యలు తీసుకోవద్దు అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని మంత్రి శ్రీధర్ బాబు వ్యాఖ్యలు చేశారు. చివరగా దీనిపై స్పందించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్.. ఫోటో మార్ఫింగ్‌పై విచారణ చేసి కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## రధసారధి కోసం కమలం కసరత్తు

-మొదటిపేజీ తరువాయి

రాజేందర్, ధర్మపురి అరవింద్, డీకే అరుణ తోపాటు ఎమ్మెల్యే పాయల్ శంకర్, మాజీ ఎమ్మెల్సీ రామచందర్ రావు, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, కల్వకుర్తి నుంచి ఆరు సార్లు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయిన ఆచారి అధిష్టానం ముందు తమ విన్నపాలు విన్నవించుకున్నారు. ఈ నేపథ్యంలోనే షార్ట్? లిస్ట్? తయారుచేసి అభిప్రాయసేకరణ కూడా పూర్తి చేసింది బీజేపీ హైకమాండ్?.కేంద్ర ప్రభుత్వంలో మంత్రిగా కిషన్? రెడ్డి కొనసాగుతున్నారు. మరోవైపు బీజేఎల్పీ నేతగా మహేశ్వర్? రెడ్డి ఉన్నారు. తాజాగా లోక్? సభలో బీజేపీ విప్?గా చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్? రెడ్డికి ఛాన్స్? దక్కింది. బీజేపీ రాష్ట్ర పగ్గాలు రెడ్డిలకు కాకుండా ఇతర వర్గాలకే కేటాయించే ఛాన్స్? ఉందనే ప్రచారం జరుగుతోంది. బీసీ వర్గం నుంచి మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్?, నిజామాబాద్? ఎంపీ ధర్మపురి అరవింద్ మధ్?య తీవ్ర? పోటీ నెలకొంది. మున్నూరు కాపు సామాజిక వర్గం నుంచి ఆల్రాడీ బండి సంజయ్? కేంద్ర మంత్రిగా ఉన్న నేపథ్యంలో.. ధర్మపురి అరవింద్? కు రాష్ట్ర పార్టీ బాధ్యతలు అప్పగించడంపై అనుమానాలు తలెత్తుతున్నాయి.ఇక, ముదిరాజ్? సామాజిక వర్గం నుంచి ఈటల రాజేందర్? వైపే పార్టీ అధిష్టానం మొగ్గుచూపుతున్నట్లు సమాచారం. ఈ మేరకు పార్టీ హైకమాండ్? సంకేతాలు కూడా ఇచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. రాష్ట్ర కార్యవర్గ సమావేశాలకు చీఫ్? గెస్ట్? గా వచ్చిన కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రదాన్?.. పార్టీలో కొత్త, పాత వివాదంపై క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశారు. కండువా కప్పుకున్న రోజు నుంచే పార్టీ నేతగా పరిగణిస్తామన్నారు కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రదాన్?. అంతేకాదు.. ఇటీవల ఎంపీ ఈటల రాజేందర్? సమయం దొరికిన ప్రతీ సందర్భంలోనూ పార్టీ రాష్ట్ర కార్యాలయంలోనే ఉంటున్నారు.మరోవైపు, మాజీ ఎమ్మెల్సీ రామచందర్? రావు? బీజేపీ హైకమాండ్? అశీస్సులు పొందడానికి తీవ్ర స్థాయిలో ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే సంఘ పరివార క్షేత్రాల నేతలంతా రామచందర్? రావుకు మద్దతుగా నిలిచినట్లు ప్రచారం జరుగుతోంది.

## తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేయస్కరం - ఎంపీడీవో శంకరయ్య



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి ఆగష్టు 02:** అడ్డ గూడూరు అంగన్వాడి 1 వ సెంటర్ లో ఎంపీడీవో అధ్యక్షతన తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు . ఈ సందర్భంగా ఎంపీడీవో శంకరయ్య అంగన్వాడి సూపర్వైజర్ మధురమ్మ మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు అమృత హారం, తల్లిపాలకు ప్రత్యామ్నాయం ఏది లేదని శిశువు ఆరోగ్యంగా ఎదగడం లో తల్లిపాలు కీలక పాత్ర పోషిస్తాయని అప్పుడే పుట్టిన బిడ్డలకు ముర్రుపాలు పట్టించాలి అని ఆన్నారు. తల్లిపాలు ఆరు నెల వరకు ఇవ్వాలన్నారు. ఆరు నెలల తర్వాత అదనపు ఆహారం మొదలుపెట్టాలని తల్లులకు అవగాహన కల్పించారు . ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ ప్రేమలత హెల్త్ సూపర్వైజర్ శారద అంగన్వాడీ టీచర్లు రాములమ్మ సోమనాగేశ్వరి మల్లమ్మ, ఏఎన్ఎంలు ఆశలు తల్లులు బాలింతలు గర్భిణీలు పిల్లలు పాల్గొన్నారు

## సొంత ఖర్చులతో గ్రామంలో పలు పనులకు మరమ్మత్తులు చేయించిన మాజీ సర్పంచ్ నారగోని



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి ఆగష్టు 02:** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డ గూడూరు మండలం లక్ష్మీదేవి కాల్వ గ్రామం మాజీ సర్పంచ్ నారగోని అంజయ్య గౌడ్ తన ఊరి ఆడబిడ్డలు రాబోయే బోనాలు బతుకమ్మ పండుగలకు ఇబ్బంది పడకూడదని గ్రామపంచాయతీ దగ్గర డబ్బులు లేకున్నా తన సొంత డబ్బులు లక్ష రూపాయలు ఖర్చుపెట్టి జెసిబి సహాయంతో రోడ్డు పక్కన పెరిగిన చెట్లను తొలగించి బాటలు కాలువలు దేవుని గుల్ల చుట్టూ ఇసుక పోసి చదును చేయించిన మాజీ సర్పంచ్ నారగోని అంజయ్య గౌడ్ చేసే పనులను గ్రామస్థులు అభినందించారు.

## యువత డ్రగ్స్ మాయలో పడొద్దు

ఆలేరు ఎస్సై వెంకట శ్రీను




**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి ఆగష్టు 2:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో యూత్ కాంగ్రెస్ నాయకులు కలకుంట్ల లోకేష్ కాసుల భాస్కర్ ఆధ్వర్యంలో డ్రగ్స్ మహమ్మారిని తరిమి కొడదాం యువత భవిష్యత్ ను కాపాడుకుందాం అనే సంకల్పంతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్సై వెంకట శ్రీను హాజరై మాట్లాడుతూ డ్రగ్స్ మాయలో పడి యువత భవిష్యత్ ని కోల్పోయి తల్లి తండ్రులకి దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రగ్స్ మత్తులో పడి చదువును కోల్పోయి నేరాలకి పాల్పడి జీవితం పాడు చేసుకోవడం బాధాకరమన్నారు. అందుకే డ్రగ్స్ అనే మహమ్మారిని తరిమి కొట్టేందుకు ప్రతి ఒక్కరూ పాటుపడాలి అని అన్నారు. ఉజ్వల భవిష్యత్తు ను పదిమందికి ఉపయోగపడేలా తీర్చిదిద్దుకొని మంచి బాటలో నడిచి అందరికీ ఆదర్శంగా నిలబడాలని హితువు పలికారు. ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణ 6వ వార్డు కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు పర్శ నరేష్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు సంగి రంజిత్ ఎన్ఎస్యూఐ పట్టణ నాయకులు ఊత పవన్ చరణ్ నవీన్ బాబు దీక్షిత్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## మంద కృష్ణ పోరాట ఫలితమే వర్గీకరణ




**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి ఆగష్టు 02:** మంద కృష్ణ మాదిగ సుధీర్ఘ అలుపెరగని పోరాట ఫలితమే ఎస్సీ ఎస్టీ ఏబిసిడి వర్గీకరణ సాధ్యమైందని బేడా బుడగ జంగాల నాయకులు అన్నారు. శుక్రవారం బేడా బుడగ జంగాల ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మోతె తిరుపతి అబ్రహం సారయ్య కన్నె బాబు తూర్పటి నర్సింహా కళ్లెం భాస్కర్ మోతె ఎలాస్వామి హిటచ్ జావీద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్న తెలంగాణ టిడిపి పార్టీ

దశాబ్దాలుగా ఎన్నో వెనుకబడ్డ కులాలకు ఈ తీర్పు వల్ల న్యాయం జరుగుతుంది

**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో హైదరాబాదు ఆగష్టు 02 :**గత 30 ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ కోసం కృషి చేస్తున్న మందకృష్ణ మాదిగ కు తెలంగాణ టిడిపి పార్టీ తరపున కృతజ్ఞతలు తెలియజేసిన వాణిజ్య విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి మోత్కూరి రాజేందర్ గౌడ్ ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఉమ్మడి ఏపీలో ఎస్సీ వర్గీకరణను చంద్రబాబు నాయుడు చేశారని మందకృష్ణ మాదిగ చెప్పడం హర్షించదగిన విషయమని బడుగు బలహీన వర్గాలకు టిడిపి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ఎనలేని కృషి చేస్తుందని తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి మోత్కూరి రాజేందర్ గౌడ్ తెలిపారు

# సూదగాని ఎట్టయ్య సేవలు స్ఫూర్తిదాయకం

కేజీ కేఎస్ జిల్లా అధ్యక్షుడు రాగీరు కృష్ణయ్య



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి ఆగష్టు 2:** అమరజీవి సూదగాని ఎట్టయ్య అందించిన సేవల స్ఫూర్తితో గీత కార్మికుల సమస్యలపై పనిచేస్తామని కల్లు గీతా కార్మిక సంఘం (కేజీకేఎస్) జిల్లా అధ్యక్షుడు రాగీరు కృష్ణయ్య అన్నారు. కేజీకేఎస్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కల్లు గీత వృత్తి సంక్షేమం కోసం పనిచేస్తూ కుమారులైన వారిని తలుస్తూ ఆగస్టు 2 నుండి 18 తేదీ వరకు తలపెట్టిన అమరుల యాదిలో భాగంగా ఎట్టయ్య సొంత గ్రామమైన యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శర్బనాపురం గ్రామంలో కల్లు గీతా కార్మిక సంఘంలో శుక్రవారం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ కల్లుగీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఎట్టయ్య జీవితాంతం నిరంతరం పనిచేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. గీతా కార్మికులకు భరోసా ఇస్తూ అనేక ఉద్యమాలకు శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యుడు దూపాటి వెంకటేష్ మండల గౌరవ అధ్యక్షుడు సూదగాని సత్య రాజయ్య మాజీ సర్పంచ్ సూదగాని నర్సమ్మ సొసైటీ అధ్యక్షులు గడ్డమీది సత్తయ్య సూదగాని కృష్ణ పాల ఉత్పత్తి దారుల సహకార సంఘం చైర్మన్ సూదగాని పరశురాములు కారే రాజు సూదగాని శ్రీను గడ్డమీది యాదగిరి రాచమల్లు సిద్దులు సీత భిక్షపతి అంగడి నగేష్ ఏదు లింగం తదితరులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి అమ్మవారికి మొక్కులు చెల్లించిన బెజ్జారపు శ్రీనివాస్



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి ఆగస్టు 02 :**కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం పేదలకు రైతులకు ఉపయోగపడే ఎన్నో అద్భుతమైన పథకాలు తీసుకు వచ్చిందని అలాగే చరిత్రలో ఎవరూ చేయని రైతు రుణమాఫీ చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క లు తెలంగాణ ప్రజల అభ్యున్నతికి నిత్యం పాటుపడే కాంగ్రెస్ పార్టీ కి రాష్ట్ర ప్రభుత్వానికి అలాగే కోరుట్ల నియోజకవర్గంలో ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని పరితపించే నాయకులు కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నరసింగరావు సుప్రీంకోర్టు న్యాయవాది కొమిరెడ్డి కరంచంద్ లకు అమ్మవారి ఆశీస్సులు అండదండలు ఉండాలని కోరుకుంటూ మొక్కులు చెల్లించానని తెలియజేశారు

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ బెజ్జారపు శ్రీనివాస్ ప్రభుత్వ ఏజీపీ న్యాయవాది అబ్దుల్ అఫీజ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిప్పి రెడ్డి అంజిరెడ్డి పూదరి రాము పార్టీ పట్టణ కార్యదర్శి తుమ్మనపల్లి రాంప్రసాద్ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్రోళ్ల హనుమాండ్లు యాదవ్ కౌన్సిలర్ యమ రాజయ్య కంబ సురేష్ ఎంఎ ముఖీమ్ డాక్టర్ నరేష్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మహాలక్ష్మి అమ్మవారికి మొక్కులు చెల్లించిన పట్టణ కాంగ్రెస్ శ్రేణులు




**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి ఆగస్టు 02 :**మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహాలక్ష్మి అమ్మవారికి మొక్కులు చెల్లించారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నరసింగరావు జువ్వాడి కృష్ణారావు సుప్రీంకోర్టు న్యాయవాది కొమిరెడ్డి కరంచంద్ ల నాయకత్వంలో కోరుట్ల నియోజకవర్గం మెట్ పల్లి పట్టణం అభివృద్ధి పథంలో నడుస్తూ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తుమ్మనపల్లి రాంప్రసాద్ అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు తిప్పి రెడ్డి అంజిరెడ్డి ఎజిపి అబ్దుల్ హఫీజ్ డాక్టర్ బెజ్జారపు శ్రీనివాస్ మాజీ మున్సిపల్ చైర్మన్ ఎర్రోళ్ల నర్సక్క హనుమాండ్లు మైనార్టీ పట్టణ అధ్యక్షులు ఎంఎ ముఖీమ్ పూదరి రామ గౌడ్ మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు మాధవరెడ్డి పట్టణ కార్యదర్శి కంభ సురేష్ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సోమిడి శివ అరిగేల రాజశేఖర్ సుంకె ప్రసాద్ వన్నెల శశి రాం పెల్లి శ్యామ్ సోమిడి వంశి జ్ఞానేశ్వర్ బర్ల బద్రి లతో పాటు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వేం పేట లో పలు రోడ్లను బాగు చేయించిన మ్యాదరి రామకృష్ణ ను అభినందించిన గ్రామస్థులు



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి రూరల్ ప్రతినిధి ఆగస్టు 02 :** మెట్ పల్లి మండలం లోని వేం పేట్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల పక్కన గల త్రోవలో గుంతలు పడి వర్షానికి రాకపోకలకు ఇబ్బందిగా ఉందని అలాగే పాఠశాల ముందు కూడా నీళ్లు నిలుస్తున్నాయని వెంపేట గ్రామ కార్యదర్శి తో పాటు మాజీ ఉపసర్పంచ్ గోరుమంతుల ప్రవీణ్ కుమార్ మ్యాదరి రామకృష్ణ లు పరిశీలించారు .వెంటనే స్పందించిన మ్యాదరి రామకృష్ణ తన స్వంత నిధులతో మూడు టిప్పర్ ల సన్న కంకర పోయించారు. మెట్ పల్లి ఎంపిఓ రామకృష్ణ ను అభినందించారు. అలాగే గ్రామ ప్రజలు రామకృష్ణ గతంలో కూడా ఆలయాల్లో అన్నదానాలు దానధర్మాలు చేసారని వారికి కృత్షతలు తెలియజేశారు

## ప్రధాని మోడీ రేవంత్ రెడ్డి మంద కృష్ణ ల చిత్ర పటాలకు పాలాభిషేకం చేసిన అంబేద్కర్ మాదిగ యువజన సంఘం



**షణ్ముఖ వెలుగు కోరుట్ల క్రైం ప్రతినిధి ఆగష్టు 02:** ఎస్సీ ఎస్టీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తూ కోరుట్ల అంబేద్కర్ మాదిగ యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మార్పీఎస్ ఉద్యమ నేత మంద కృష్ణ మాదిగ ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. శుక్రవారం కోరుట్ల పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ మాదిగ యువజన సంఘం అధ్యక్షులు శనిగారపు రాజేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ మాట్లాడుతూ ముప్పై సంవత్సరాలుగా చేస్తున్న వర్గీకరణ ఉద్యమం ఈరోజు సంచలనాత్మక తీర్పుతో ఎస్సీ ఎస్టీ ఉప కులాలకు న్యాయం జరుగుతుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఎస్సీ ఎస్టీ ప్రజలు అభివృద్ధి పథంలోకి వస్తారనే ఆశలను నిర్వీర్యం చేయకుండా వారిని అక్కున చేర్చుకోవడం రాజ్యాంగాన్ని రక్షించడం ప్రభుత్వాలు ప్రజాప్రతినిధులు బాధ్యతగా స్వీకరించాలని పేట భాస్కర్ కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ అధ్యక్షులు కొంతం రాజం తిరుమల గంగాధర్ కౌన్సిలర్ లు మోర్తాడ్ లక్ష్మీ నారాయణ ఎంబేరి నాగభూషణం ఫిషర్ మేన్ కమిటీ అధ్యక్షుడు ఇట్యాల రాజేందర్ బిజెపి దళిత మోర్చా అధ్యక్షుడు బెక్కెం అశోక్ అంబేద్కర్ మాదిగ యువజన సంఘం కోశాధికారి చిట్యాల ప్రభాకర్ మోర్తాడ్ రాజశేఖర్ నరేష్ నాయకులు చిట్యాల లక్ష్మణ్ లచ్చయ్య దొబ్బల వెంకటేష్ తాళ్లు పెల్లి మనోజ్ వంక కిరణ్ తెడ్డు విజయ్ దినేశ్ రూపేష్ చింటు తదితరులు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT NO.51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN: 523225. Mobile: 9494177939, RNI: APTEL 16448. e-mail: rkreport9@gmail.com. E-Paper: shanmukhavelugu.com